క్లుప్తంగా

మాలతీలతకు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల పరిశోధకురాలు టీ.మాలతీలతకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఎఫెక్ట్ ఆఫ్ ఆక్యుపేషనల్ స్ట్రెస్ అమాంగ్ పోలీస్ పర్సనల్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి మాలతీలతకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. కామర్స్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్.కమలేశ్వర్‌రావు పర్యవేక్షణలో మాలతీలత తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

రోడ్డుపై డబ్బాను తొలగించాలి



రోడ్డుపై ఏర్పాటు చేసిన డబ్బా వద్ద రాజు, తదితరులు

ఖిలా వరంగల్: విద్యానగర్ రోడ్డు –2లో రాకపోకలకు అంతరాయం కల్పించేలా ఏర్పాటు చేసిన డబ్బాను తక్షణమే తొలగించాలని ఆ కాలనీ అధ్యక్షుడు ఎనుగంటి రాజు డిమాండ్ చేశారు. కాలనీ రోడ్డుపై ఏర్పాటు చేసిన డబ్బాను కాలనీ ప్రతినిధులతో కలిసి ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఖమ్మం రోడ్డు నుంచి కాలనీకి వచ్చే మలుపు వద్ద డబ్బా ఏర్పాటు చేసి రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్పిస్తున్న వ్యక్తిపై బల్దియా, ట్రాఫిక్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, రమేష్, కుమారస్వామి, రాధాకృష్ణ, తోట చందర్, చంద్రయ్య, జక్కన్న, అజయ్, మద్దూరి శివ, కృపాకర్ పాల్గొన్నారు.

శివ పార్వతులకు పట్టు వస్త్రాల సమర్పణ



శివకల్యాణంలో పాల్గొన్న కార్పొరేటర్ దంపతులు, తదితరులు

కాశిబుగ్గ: కాశిబుగ్గలోని మార్కండేయ దేవాలయంలో ఆదివారం జరిగిన శివకల్యాణంలో శివ పార్వతులకు స్థానిక కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, దుర్గాదేవి దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకుడు గణేష్ ఆధ్వర్యంలో జరిగిన కల్యాణ వేడుకల్లో కార్పొరేటర్ అల్లుడు, కూతురు ఎస్ఆర్ఐలు నవీన, వంశీ దంపతులతో పాటు బయ్య స్వామి, చంద్రశేఖర్, తోట బాలరాజు, వలుపదాసు గోపి, కుసుమ సతీష్, మార్త ఆంజనేయులు, ఓంప్రకాశ్, గుండేటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌కు స్పందన



టాలెంట్ టెస్ట్ రాస్తున్న విద్యార్థులు

కాజీపేట అర్బన్: 31వ డివిజన్ పరిధిలోని న్యూశాయంపేటలోని రాజస్థాన్ కోటా కెరీర్ పాయింట్‌లో ఆదివారం నిర్వహించిన సీపీ స్టార్ –23 టాలెంట్ టెస్ట్‌కు విశేష స్పందన లభించిందని బ్రాంచ్ చైర్మన్ జూలపల్లి కరుణాకర్ తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు ఐఐటీ, నీట్, జేఈఈలలో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు జాతీయ స్థాయి అగ్రగామి సంస్థ కెరీర్ పాయింట్ కోటా రాజస్థాన్‌లో అవకాశం కల్పించేందుకు టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు వివరించారు. ఆదివారం నిర్వహించిన పరీక్షలో 980 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఉచిత శిక్షణ, స్కాలర్‌షిప్ సౌకర్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కెరీర్ పాయింట్ డైరెక్టర్లు మధుపాల్, దేవేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

హసన్‌పర్తి: ఎర్రగట్టు వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆరోగ్య సొసైటీ ఆధ్వర్యంలో భగీరథ కార్డియాక్ ఆస్పత్రి సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా షుగర్, బీపీ, ఈసీజీ, లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలు నిర్వహించారు. 2డీ ఏకోతో పాటు గుండెకు సంబంధించిన పరీక్షలు 50శాతం సబ్సిడీపై నిర్వహిస్తామని ఆస్పత్రి నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ భగీరథ, డాక్టర్ మేఘన, డాక్టర్ రాకేష్, కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, విశ్వక్సేన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పావుశెట్టి వెంకటేశం, సాంబయ్య, సత్యనారాయ, సట్కూరి సంతోష్, కందుకూరి కృష్ణమూర్తి, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

లెక్కలతో కుస్తీపట్టిన విద్యార్థులు

జిల్లా స్థాయి 'సాక్షి' స్పెల్‌బీ, మ్యాథ్స్‌బీకి విశేష స్పందన

- 200 మందికిపైగా హాజరు
- ప్రతిభ కనబరిచిన వారు రీజినల్ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం



సోమిడిలోని తాళ్ల పద్మావతి కళాశాలలో సాక్షి స్పెల్‌బీ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

కాజీపేట: విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు 'సాక్షి' ఆధ్వర్యంలో ఆదివారం స్పెల్ బీ, మ్యాథ్స్ బీ జిల్లాస్థాయి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు సోమిడిలోని తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాల వేదికగా మారింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు పాఠశాలలకు చెందిన 200మందికి పైగా విద్యార్థులు పాల్గొని ప్రాథమిక స్థాయిలో తమ ప్రతిభ కనపరిచి జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వరంగల్ 'సాక్షి' బ్రాంచ్ మేనేజర్ వీ.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొనడం వలన వారికి పైస్థాయి పోటీ పరీక్షలను ఎలా ఎదుర్కోవాలో అవగతం అవుతుందని చెప్పారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారు రీజినల్ స్థాయి పరీక్షలకు ఎంపిక అవుతారని తెలిపారు. విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభాపాటవాలను వెలికితీయడంలో 'సాక్షి' ఎప్పుడూ ముందంజలో ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రెజెంటింగ్ స్పాన్సర్‌గా డ్యూక్స్ వ్యాఫి, అసోసియేట్ స్పాన్సర్‌గా ట్రిప్స్ ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవహరించినట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనాలనుకుంటే 95055 14424 నంబర్‌లో సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సాక్షి దినపత్రిక బ్యూరో ఇన్‌చార్జ్ గడ్డం రాజిరెడ్డి, ఈవెంట్స్ మేనేజర్ ఎస్.సుమన్ గుప్తా, ఎడిషన్ ఇన్‌చార్జ్ వర్ధెల్లి లింగయ్యతో పాటు సాక్షి బృందం సభ్యులు పాల్గొన్నారు.

మరిన్ని మెళకువలు నేర్చుకున్నా..



సాక్షి స్పెల్‌బీలో పాల్గొనడం వల్ల గణితంలో మరికొన్ని సూత్రాలు, మెళకువలు నేర్చుకున్నాను. ఆ సూత్రాల వాడక విధానంపై అవగాహన కలిగింది. ఇప్పుడు ఎలాంటి జంకు లేకుండా గణిత శాస్త్రంలో అన్ని లెక్కలు చేయవచ్చనే నమ్మకం కలిగింది.

– బిల్విక, బిర్లా ఓపెన్ మైండ్ హైస్కూల్

చాలా ప్రయోజనాలు ఉన్నాయి



సాక్షి స్పెల్‌బీ పోటీల్లో పాల్గొనడం వల్ల గణిత శాస్త్రంలో అనేక ప్రయోజనాలను అవగతం చేసుకున్నాను. గణితం మీద పట్టు సాధించడంతో జీవితంలో రాణించడానికి అనేక అవకాశాలు దక్కుతాయి.

– ధ్రువన్ సాయి, 5వ తరగతి, షైన్ ఉన్నత పాఠశాల

ప్రతిభను సానబెట్టేందుకు..



విద్యార్థుల్లో ప్రతిభను సానబెట్టేందుకు, పోటీతత్వం పెంచేందుకు సాక్షి స్పెషల్‌బీ, మ్యాథ్స్‌బీ పరీక్షలు ఉపయుక్తంగా ఉంటాయి. లెక్కల్లో తార్కిక ఆలోచన గణన పెంపొందుతాయి. విద్యార్థులకు ఇటువంటి పరీక్షలు బాగా ఉపయోగపడతాయి.

– ఎస్.సాత్విక్, స్టాండర్డ్ హైస్కూల్

పోటీ పరీక్షలతో ఎంతో మేలు



పాఠశాల నుంచే పోటీ పరీక్షల్లో పాల్గొనడం మరచిపోలేని అనుభూతి. పరీక్షలు రాయడం వల్ల అనేక అంశాలు అవగతం అవుతాయి. విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న శక్తులు బయటపడతాయి. అనేక విషయాలను నేర్చుకోవచ్చు.

– చరణ్, వైబ్రెంట్ హైస్కూల్

సులువుగా మ్యాథ్స్‌పై పట్టు



నేను మహాత్మా జ్యోతిరావు పూలే ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాను. స్పెల్‌బీ మ్యాథ్స్ వల్ల అనేక నూతన అంశాలను నేర్చుకున్నాను. ఉపాధ్యాయులు బోధించే అంశాలను సులువుగా అర్థం చేసుకోవడంలో పట్టు సాధించాను.

– వై.వంశిక, ఎంజేపీ

ఫైనల్స్ వరకు వచ్చాను..



నేను కాజీపేట మండలం సోమిడి శివారులో ఉన్న తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో 5వ తరగతి చదువుతున్నాను. చిన్ననాటి నుంచే తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు నా ఉన్నతికి దోహదపడుతున్నారు. ఫైనల్స్‌కు చేరుకోవడం ఆనందంగా ఉంది.

– మోక్షిత్, 5వ తరగతి, తాళ్ల పద్మావతి స్కూల్

గణితంపై భయం పోయింది



గణితశాస్త్రంపై భయాన్ని పోగొట్టడంలో సాక్షి మ్యాథ్స్, స్పెల్‌బీ ఎంతగానో ఉపయోగపడ్డాయి. లెక్కలంటే కఠినం కాదని ఎంతో సులభంగా నేర్చుకోవచ్చనే అవగాహన కలిగింది. తోటి విద్యార్థులతో పోటీపడి హాజరుకావడం ద్వారా భవిష్యత్తుపై ఒక నమ్మకం కలిగింది.

–కే.నాన్శ్య, క్రియేటివ్ మోడల్ హైస్కూల్

గణితంపై పట్టు సాధిస్తున్న పిల్లలు



సాక్షి దినపత్రిక నిర్వహించిన స్పెల్‌బీ, మ్యాథ్స్‌బీ పోటీలు పిల్లలకు ఎంతో ప్రయోజనకరంగా మారాయి. గణితంపై భయాన్ని దూరం చేసేందుకు నూతన విధానాలపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన పరీక్షలు ఆసక్తికరంగా మారింది.

– తాళ్ల మల్లేశం, తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్

కార్యకర్తలను కాపాడుకుంటా..



మాట్లాడుతున్న అరూరి రమేష్

హసన్‌పర్తి: ఓటమి చవిచూసినప్పటికీ కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. హంటర్‌రోడ్డులోని సీఎస్ఆర్ గార్డెన్‌లో బీఆర్ఎస్ వర్ధన్నపేట నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపోటములు సహజమని అన్నారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యమ స్ఫూర్తితో పార్టీని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వర్ధన్నపేటలోని అన్ని గ్రామపంచాయతీల్లో గులాబీ జెండా ఎగురవేయాలని కోరారు. సమావేశంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎల్లావుల లలితాయాదవ్, ఎంపీపీలు మధుమతి, కేతపాక సునీత, అప్పారావు, జెడ్పీటీసీలు సునీత, భిక్షపతి, కార్పొరేటర్లు సిరంగి సునీల్, జక్కుల రజిత, షీబారాణి, దివ్యారాణి, సులోచన, అరుణ, ఇండ్ల నాగేశ్వర్‌రావు, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్, చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, మణీందర్, అటికం రవీందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రజనీకుమార్, తదితరులు పాల్గొన్నారు. తొలుత వర్ధన్నపేటలో బీఆర్ఎస్ అభ్యర్థి ఓటమిపై సమీక్షించారు.

మడికొండలో పోలీసు కళాజాతా



మడికొండ: మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వినియోగంపై ప్రజలకు మడికొండ పోలీసుల ఆధ్వర్యంలో కళాబృందం సభ్యులు అవగాహన కల్పించారు. మడికొండలోని వాల్మీకి భవనం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన కళాజాతాలో ఎస్సై రాజబాబు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు బానిసై భవిష్యత్‌ను అంధకారం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని చెప్పారు. గ్రామంలోకి అనుమానాస్పద వ్యక్తులు వస్తే 100 నంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

ఎమ్మెల్యే నాయినికి ఘన స్వాగతం



స్వాగతం పలుకుతున్న నృత్యకారులు



నాయినిని సన్మానిస్తున్న టీఎన్జీఓస్ నాయకులు

కాజీపేట రూరల్: కాజీపేట బాపూజీనగర్‌లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి సదాశ్రీ కూచిపూడి నృత్యాలయ శిక్షణ కేంద్రం నిర్వాహకులు దువ్వ వీరవెంకట రాజులు, రేవతి ఆధ్వర్యంలో చిన్నారులు పూలు, మంగళ హారతులతో ఆదివారం ఘన స్వాగతం పలికారు. కార్పొరేటర్లు జక్కుల రవీందర్, విజయశ్రీ, నాయకులు శ్రీనివాస్, ఎర్రబెల్లి స్వర్ణ, శ్రీనివాస్, భట్టి శ్రీనివాస్, అంకూస్, సాంబయ్య, సుధాకర్‌రెడ్డి, గుంటి కుమార్, కొమురవెల్లి రమేష్ పాల్గొన్నారు.

ఘనస్వాగతం పలికిన టీఎన్జీఓస్ నాయకులు

హన్మకొండ అర్బన్: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మొదటిసారిగా నగరానికి ఆదివారం వచ్చిన నాయిని రాజేందర్‌రెడ్డికి జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో నాయకులు కలెక్టరేట్ ఎదుట ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉద్యోగులు బాణసంచా కాల్చి నాయినిని సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘ నాయకులు శ్యామ్‌సుందర్, కత్తి రమేష్, మోయిస్, లక్ష్మీప్రసాద్, నాయకులు సలీం, రాజమౌళి, సురేష్, రాజీవ్, రాంప్రసాద్, ప్రణయ్, పైడి రాజు, రామాంజనేయులు పాల్గొన్నారు.



పుష్పగుచ్ఛం అందిస్తున్న ఈఈయూ నాయకులు

'నాయిని'ని కలిసిన టీఎస్ఈఈయూ నేతలు

హన్మకొండ: రాజేందర్ రెడ్డిని ఐఎన్‌టీయూసీ అనుబంధ తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్ఈఈయూ) –327 నాయకులు కలిశారు. పార్టీ కార్యాలయంలో ఆయనను టీఎస్ఈఈయూ –327 రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ.రాజిరెడ్డి, టీఎస్ఎన్పీడీసీఎల్ శాఖ అధ్యక్షుడు పీ.మహేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో టీఎస్ఈఈయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ఎం.బుచ్చయ్య, గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు డీ.సదయ్య, కార్యదర్శి ఓదేలు పాల్గొన్నారు.

దళిత మహిళను హత్యచేసిన వారిని శిక్షించాలి



మాట్లాడుతున్న మర్యాల కృష్ణ

కాజీపేట రూరల్: నల్లగొండ మండలం వెలుగుపల్లి గ్రామానికి చెందిన వల్లందాసు మంజుల (35) అనే దళిత మహిళను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తేజోమయి మాలకుల సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మార్యాల కృష్ణ, బండి విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. కాజీపేట బాపూజీనగర్ పోచమ్మగుడి ఆవరణంలో ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ దళిత మహిళ హత్య ఘటనలో నిందితులు ఎంతటి వారైనా ప్రభుత్వం కఠినంగా శిక్షించి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సూచించారు. సమావేశంలో తేజోమయి మాల కుల సంఘం నాయకులు పప్పుల గోవర్ధన్, సీహెచ్.కొమ్మాలు, కోండ్ర నర్సింగరావు, కొత్త రవి, నీరటి సాయిరాజ్, కాందారి రాజమౌళి, బండి రాంచందర్, పరిదల శేఖర్, ఉప్పలరావు, మహేందర్, యాదగిరి, పట్నం మనోహర్, రాజ్‌కుమార్, గడ్డం వెంకటస్వామి, శ్రీకాంత్, సంగారపు రాజు, బలరాం పాల్గొన్నారు.

రాజగోపాలాచారి సేవలు మరువలేం



రాజాజీకి నివాళులర్పిస్తున్న కాలనీవాసులు

హన్మకొండ: స్వాతంత్ర్య భారత మొదటి, చివరి గవర్నర్ జనరల్, స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయవేత్త చక్రవర్తుల రాజగోపాలాచారి సేవలు మరువలేనివని బీఆర్ఎస్ నాయకుడు చల్ల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. హనుమకొండ హనుమాన్‌నగర్ –1లో రాజగోపాలచారి 145వ జయంతిని ఆదివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజగోపాలచారి చిత్రపటానికి కాలనీవాసులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ చక్రవర్తుల రాజగోపాలచారి రాజాజీగా పేరుగాంచారని వివరించారు. 1937లో మద్రాస్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేశారని, దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న పొందిన మొదటి వ్యక్తి రాజగోపాలాచారి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మొట్ల మనోహర్, కుమార్‌రెడ్డి, శ్రీనివాస్, సిరిమల్లె రాజయ్య, రాజు, రాజేందర్, రాజ్‌కుమార్, వెంకటేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల రిజర్వేషన్ అంశాన్ని పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న అభినాష్

ఖిలా వరంగల్: ముదిరాజ్‌ల రిజర్వేషన్ అంశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మెపా) వరంగల్ జిల్లా అధ్యక్షుడు కలకొండ అభినాష్ ముదిరాజ్ కోరారు. వరంగల్ శివనగర్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చేందుకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన అంశాన్ని అమలు చేయాలని సూచించారు. సొసైటీ, మార్కెట్ సభ్యత్వాల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, సబ్సిడీలు కేటాయించాలన్నారు. సమావేశంలో బయ్య శ్రీకాంత్, ప్రభాకర్, జెన్న సునీల్, కృష్ణకాంత్, సురేందర్, చిన్న, సతీష్, రాజు, బైరి సతీష్ పాల్గొన్నారు.

కార్తీక వన భోజనాలు



వనభోజనాల్లో ఆర్యవైశ్య సంఘం సభ్యులు

కాజీపేట: కాజీపేట మండల శివారులోని ఓ తోటలో కన్యకా పరమేశ్వరి పరపతి సంఘం సభ్యులు ఆదివారం కార్తీక వన భోజనాలు నిర్వహించారు. సమీపంలో ఉన్న హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం, ఆటపాటలతో కాలక్షేపం చేశారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అనంగం యాదగిరి, వేణుగోపాల్, కోశాధికారి కొడకండ్ల రాజేందర్, సభ్యులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఫెలోషిప్ ప్రదానం

ఐనవోలు : కొండపర్తి గ్రామానికి చెందిన బర్ల శ్రవణ్ బీఆర్ అంబేడ్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డును ఢిల్లీలో అందుకున్నారు. భారతీయ దళిత సాహిత్య అకాడమీ 39వ జాతీయ కాన్ఫరెన్స్ ఢిల్లీ వేదికగా సోషల్ యాక్టివిస్ట్ విభాగంలో అకాడమీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సుమనాక్షర్, దక్షిణ భారత సెక్రటరీ, తెలంగాణ ప్రెసిడెంట్ డాక్టర్ జితేందర్ చేతుల మీదుగా జాతీయ అవార్డును అందుకున్నట్లు శ్రవణ్ తెలిపారు.

యేసు మార్గం అనుసరణీయం



హసన్‌పర్తి: యేసు మార్గం అనుసరణీయమని డాక్టర్ జోసఫ్ క్రిస్టఫర్ అన్నారు. హసన్‌పర్తి మండలం సీతంపేటలోని బెత్లెహెం చర్చిలో కృతజ్ఞతాలార్పణ పండుగను భక్తిశ్రద్ధలతో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసును రక్షకుడిగా అంగీకరించి ప్రతిఒక్కరూ తమ కష్టార్జితంలో దశమ భాగం చెల్లించి ప్రభు ఆశీర్వాదం పొందాలని సూచించారు. సంఘం కాపరి డాక్టర్ రవిరాకుల జాబేజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మునిపల్లి సంఘం కాపరి జీ.జాన్ బ్రదర్, నోయల్ క్రిస్టిఫర్, సంఘం పెద్దలు గిన్నారపు భిక్షపతి, కోర్నెల్, సురేష్, ఆకుల లూకా తిమోతి, చిరంజీవి, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మెట్టుగుట్టపై మహాన్యాస రుద్రాభిషేకం



ప్రత్యేక రుద్రాభిషేకంలో పాల్గొన్న భక్తులు

మడికొండ: మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం సామూహిక మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, సత్యనారాయణ శర్మ మంత్రోచ్ఛరణ మధ్య రుద్రాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. దాంతో మెట్టుగుట్ట దేవాలయ ప్రాంగణం శివ నామస్మరణతో మారుమోగింది. ఈ సందర్భంగా స్వామివారికి 108రకాల ద్రవ్యాలతో స్నపనోత్సవం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి శేషుభారతి, విష్ణువర్ధన చార్యులు, దేవేందర్ శర్మ, సాయిశర్మ, మణిశర్మ, ఆలయ సిబ్బంది రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. మెట్టుగుట్టపై అయ్యప్ప స్వాములు వైభవంగా ఆరట్టు పూజ నిర్వహించారు. ముందుగా పాలగుండంలో స్వామివారికి చక్రస్నానం నిర్వహించారు. చివరి కార్తీక సోమవారం మాసశివరాత్రి సందర్భంగా స్వామివారికి సోమవారం మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు ఈఓ శేషుభారతి తెలిపారు. అలాగే, శివపార్వతుల కల్యాణం నిర్వహించి, సాయంకాలం లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ



పడిపూజలో గురుస్వాములు, భక్తులు



హాజరైన మాలధారులు

ఖిలా వరంగల్: వరంగల్ ఉర్సు సుభాష్‌నగర్‌లోని నాగేంద్రస్వామి దేవాలయం ప్రాంగణంలో ఆదివారం అయ్యప్ప మహాపడి పూజను నిర్వహించారు. 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నాగమయ్య అయ్యప్ప కుటీరం ప్రతినిధి బత్తిని సుభాష్ గౌడ్ భక్త బృందం ఆధ్వర్యంలో ఆలయ ఈఓ ఆర్.కమల, ఆలయ ప్రధాన పూజారి జాగర్లపూడి శ్రీరామ్‌శర్మ నేతృత్వంలో భారీ వేదికపై పదినెట్టాంబడిపై స్వామివారిని ప్రతిష్ఠించి ప్రత్యేక అభిషేకాలు చేవారు. పూజకు పెద్ద సంఖ్యలో అయ్యప్ప మాలధారులు తరలిరావడంతో అయ్యప్పనామ శరణుఘోషతో ఆ ప్రాంతం మార్మోగింది. పూజలో మేయర్ గుండు సుధారాణి, ప్రభాకర్ దంపతులు, స్థానిక కార్పొరేటర్లు, నాయకులు పోశాల పద్మ, స్వామి గౌడ్, గుండు చందన, పూర్ణచందర్, మరుపల్లి రవి, ఆలయ ధర్మకర్తలు, అయ్యప్ప ఉత్సవ కమిటీ బాధ్యులు పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ సురేష్ గౌడ్, ఈఓ ఆర్.కమల, సొసైటీ అధ్యక్షుడు కేడల జనార్దన్, పద్మ, స్వామి, నవీన్‌రెడ్డి, విద్యాసాగర్ పాల్గొన్నారు.

మంత్రి కొండా సురేఖను కలిసిన నాయకులు



సురేఖకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

కాశిబుగ్గ: అటవీ శాఖ, దేవాదాయ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన కొండా సురేఖ – మురళీధర్‌రావు దంపతులను హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని వారి నివాసంలో పలువురు నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో 35వ డివిజన్ అధ్యక్షుడు రేణుకుంట్ల శివకుమార్, కొత్తపల్లి శ్రీనివాస్, కొత్తూరు రాజు, గడ్డం సుధాకర్, నల్లబెల్లి రవి, ఆనంద్‌సాగర్, తుంగ విజయ్, నాగరాజు, నదీం, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.